జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త
తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి వెళతాం - ఎడిటర్
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

సోమవారం | 9-09-2024 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 122 పేజీలు: 4 వెల: రూ.7




# పలాస కేంద్రంగా నిషేధిత ప్లాస్టిక్ అమ్మకాలు...?

**ఆరుగురు సిండికేట్‌గా వ్యాపారం**
**కోట్లాది రూపాయలు వ్యాపారం**
**పర్యావరణానికి పెనుముప్పు**
**పట్టించుకోని అధికారులు**



పలాస సెప్టెంబర్ 8, (వార్త): ప్రభుత్వం నిషేధించబడిన ప్లాస్టిక్ అమ్మకాలు పలాస కాశీబుగ్గ జంట పట్టణాలలో బహిరంగంగా జరుగుతున్నాయి. పలాసకు చెందిన స్థానిక వ్యాపారులతో పాటు రాజస్తాన్ వర్తకులు సహకారంతో కోట్లాది రూపాయలు నిషేధం ప్లాస్టిక్ అమ్మకాలు జరుగుతున్నాయి. విజయవాడ, అటు ఒడిశా, రాజస్తాన్ రాష్ట్రాల నుంచి పలాసకు అక్రమ పద్ధతిలో లారీలు ద్వారా ఇక్కడకు నిషేదిత ప్లాస్టిక్ దిగుమతి జరుగుతుంది. నెలకు ఒకసారి పెద్ద ఎత్తున రాత్రి వేళల్లో అక్రమ ప్లాస్టిక్ దిగుమతి జరుగుతుంది. ఇక్కడ నుంచి మందస, హరిపురం, పూండి, తదితర ప్రాంతాలకు నిషేధిత ప్లాస్టిక్ అమ్మకాలు జరుగుతున్నాయి. అక్రమ అమ్మకాలను అరికట్టకుండా అధికారులు చోద్యం చూస్తున్నారని పర్యావరణ పరిరక్షణ సంఘం ఆందోళన వ్యక్తం చేసింది. ప్రభుత్వం పర్యావరణాన్ని కాపాడేందుకు వీలుగా వనమహోత్సవ కార్యక్రమానికి భారీ ఎత్తున నిధులు కేటాయించిందని ఇందుకోసం జంట పట్టణాలు ఉద్యమంలో మొక్కలు నాటే కార్యక్రమం చేశారని వారు తెలిపారు. పలుమార్లు అక్రమ నిషేధిత ప్లాస్టిక్ సమస్యపై అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ వారు పట్టించుకోవడంలేదని సంఘం గుర్తు చేసింది. వాతావరణ మార్పులు, పర్యావరణ కాలుష్యం నేడు మానవాళికి ముప్పుగా పరిణమిస్తున్నాయి. వీటిపై జరుగుతున్న చర్చల్లో ప్లాస్టిక్ కాలుష్యం, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. ప్లాస్టిక్ పదార్థాల్లో స్టైరీన్, బెంజీన్ లాంటి విషపూరిత రసాయనాలుంటాయి. ఇవి కాన్సర్ ముప్పును పెంచుతాయి. నాడీవ్యాధులు, శ్వాసకోస, ప్రత్యుత్పత్తి సమస్యలు, కిడ్నీ, కాలేయ రుగ్మతలకు దారితీస్తాయి. నేల, నీటిలో కలిసే సమయంలో ఇవి కొన్ని హానికర రసాయన పదార్థాలను విడుదల చేస్తాయి. దీంతో ఆ ప్రాంతంలో పండించే పంటలతోపాటు జల వనరులూ కాలుష్యం అవుతాయి. జలచరాల ప్రాణాలకూ ఇవి ముప్పు తెచ్చిపెడతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు జోక్యం చేసుకొని నిషేధించబడిన ప్లాస్టిక్ అమ్మకాలను నిలుపుదల చేసే కార్యక్రమం చేయాలని ఆ సంఘం కోరింది.

## కళింగపట్నం పరిధిలో ఘనంగా గణేష్ ఉత్సవాలు

గార, సెప్టెంబర్ 8, (వార్త): గార మండలం కళింగపట్నం పంచాయతీ పరిధిలో పెద్దపల్లి పేట, రాధాకృష్ణ పేట, విఎఫ్ఈఆర్ కాలనీ, తాన్సాహేబ్ పేట నగరాల పేట, సిలగాం గ్రామాలలో గణనాథుని ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. రాధాకృష్ణ పేట గ్రామానికి చెందిన బృందం ఆధ్వర్యంలో ఉత్సవాలను 13 రోజులపాటు నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు.



# సచివాలయ ఉద్యోగులకు పని కల్పించండి

## - ఎమ్మెల్యే కూన రవికుమార్



బూర్జ, సెప్టెంబర్ 8 (వార్త): సచివాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు పని కల్పించాలని మండల అధికారులకు ఎంఎల్ఏ కూన రవికుమార్ సూచించారు. ఆదివారం బూర్జ మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ కర్నేన దీప అధ్యక్షతన నిర్వహించిన మండల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ పూర్తిగా భ్రష్టు పట్టిందని సిబ్బంది సక్రమంగా పనిచేయటం లేదని,వారు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, కనీసం సమయపాలన కూడా పాటించక పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. వారిని హెచ్చరిస్తూ అంకితభావంతో, సేవా భావంతో పనిచేసే విధంగా వారి పనితీరు మార్చాలని అధికారులకు ఆదేశించారు. దారి తప్పిన వారిని గాడిలో పెట్టించేంత వరకు ఎప్పటికప్పుడే సచివాలయాలను ఆకస్మికంగా సందర్శించి లోపాలను సరిచేసి పనితీరు బాగా లేని వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో సమయపాలన బోర్డులను ఏర్పాటు చేయాలని, అలాగే సెలవులు పెడితే మార్క్ చేయాలని, క్షేత్రస్థాయికి వెళ్లినవారు ఎక్కడికి వెళ్లారు అనే అంశంపై వివరంగా రికార్డు పొందుపరచాలన్నారు. ఒరిస్సా వంటి ఎగువ ప్రాంతాల్లో భారీగా వర్షాలు కురుస్తున్నందిన నాగవల్లి నదిలో నీటి ప్రవాహం పెరిగి వరదల సంభవించే పరిస్థితి నెలకొంటుందని అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆయన ఆదేశించారు. రైతులకు అవసరమైన ఎరువులు సక్రమంగా అందటం లేదని, దేవదాయ శాఖ ఆర్సీఎం భూముల కోసం సభ్యులు వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాసరావు ను నిలదీసారు. సరైన సమాధానం రాకపోవడంతో ఎమ్మెల్యే కల్పించుకుని రైతులకు అవసరమైన ఎరువులు అందించటానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నప్పటికీ వ్యవసాయ శాఖ అధికారులు సిబ్బంది సకాలంలో ప్రభుత్వానికి సరైన నివేదిక ఇవ్వకపోవడం సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. వీటికి పూర్తిగా బాధ్యులు వ్యవసాయ శాఖ అధికారులు ని ఆయన స్పష్టం చేశారు. అంగన్వాడి భవన నిర్మాణాలకు గ్రామీణ ప్రాంతాల్లో సరైన స్థలాలను చూపించినట్లయితే భవనాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఆమదాలవలస నుంచి బూర్జ మండలం వరకు ప్రధాని రహదారుల్లో మరమ్మత్తులు చేపట్టేందుకు ప్రతిపాదనలు పంపించామని ఆర్ అండ్ బి ఏఈ నాయక్ అన్నారు. నీలం పేట మామిడి వలస నుంచి కాఖండ్యాం, లచ్చయ్యపేట నుండి అయ్యవారి పేట, మదనాపురం నుంచి జే,జే రోడ్డు, జీకే వలస నుంచి కొల్లివలస వరకు అనేక రోడ్ల కోసం సభ్యులు సభలో విన్నవించారు. అయ్యవారిపేటలో రోడ్డు పూర్తిగా ఆక్రమణకు గురైందని వాటిని తొలగించి రోడ్లు వేయాలని సర్పంచ్ విన్నవించారు. బూర్జ కోపరేటివ్ సొసైటీలో దొంగలు పడ్డారని అధికారికంగా రైతుల శ్రమను దోచుకున్నారని సభ్యులు సమావేశంలో గగ్గోలు పెట్టారు. ఎమ్మెల్యే స్పందించి సొసైటీకి సంబంధించిన రికార్డులు, రైతుల రుణాల వివరాలుతో హాజరుకావాలని సంబంధిత శాఖ సీఈవో జగన్కు ఆదేశించారు. ఎటువంటి తప్పిదాలున్న, అన్నం పెట్టే అన్నదాతకు మోసం చేసినట్లు రుజువైతే వారిని క్షమించేది లేదని ఆయన హెచ్చరించారు. ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు ఆరోగ్య శాఖ ప్రతినిత్యం అందుబాటులో ఉండాలని డాక్టర్లకు ఆయన ఆదేశించారు. గత ఐదేళ్లలో రైతుకు సంబంధించిన పశువులు మరణించినప్పటికీ ఒక్క క్లైమ్ కూడా రైతులకు అందలేదని సభ్యులు ఆనేపు రామకృష్ణ నాయుడు సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు. పశువుల రుణాల కోసం, గోకులాలు కోసం, గడ్డి విత్తనాలు కోసం పశువైద్య శాఖ డాక్టర్లు గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పించకపోవడంతో తీవ్ర నష్టపోతున్నారని పశు వైద్య శాఖను ప్రశ్నించారు. అలాగే పశువుల మందుల దుకాణాన్ని మండలంలో ఏర్పాటు చేయాలని సూచించారు. సింగన్నపాలెం పాఠశాలకు అవసరమైన స్థలం ఉన్నప్పటికీ గత ప్రభుత్వం ప్రజా ప్రతినిధుల ఆదేశాల మేరకు విద్యాశాఖ అధికారులు వారికి అనుగుణంగా పనులను చేపట్టి పాఠశాలలు స్థలాన్ని విడిచిపెట్టి కాంపౌండ్ నిర్మించడం తగదని స్థానిక సర్పంచ్ ప్రతినిధి తులగాపు శ్రీనివాసరావు విద్యాశాఖపై ధ్వజమెత్తారు. పాఠశాల ఆస్తులను కాపాడుకునే బాధ్యత విద్యాశాఖదేనని రవికుమార్ అన్నారు. అప్పటి ఇంజనీరింగ్ అధికారి విద్యాశాఖ అధికారులతో చర్చిస్తామన్నారు. అల్లిన ఎంపిటిసి ప్రతినిధి వైకుంఠ రావు అల్లెనలో బోర్లు ఎక్కువగా ఉన్నందున అక్కడ ఒక విద్యుత్ ట్రాన్స్ఫార్మ్ ఏర్పాటు చేయాలనీ ఎమ్మెల్యే ఆదేశించారు. మంచినీటి కుళాయిల కోసం సభ్యులు అడిగిన ప్రశ్నకు గత ప్రభుత్వం వారి జేబులు నింపుకోవడం కోసం స్వార్థ రాజకీయాలు చేసి ప్రజలకు తాగునీరు కూడా ఇవ్వలేని దుస్థితి కల్పించార న్నారు. ప్రస్తుత తెలుగుదేశం పాలనలో ఆ పరిస్థితి రాకుండా ఇంటింటికి కొళాయిలు వేయించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, గ్రామాల్లో మంచినీటి ట్యాంకులు నిర్మాణం చేపట్టి నేరుగా నాగవల్లి నది నుండి ట్యాంకులకు స్వచ్ఛమైన నదీ జలాలను అందించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశామని ఇంటింటికి తాగునీటిని అందిస్తామనీ ఆయన స్పష్టం చేశారు. బూర్జ మండలంలో పరిశ్రమలు ఏర్పాటుచేసి యువతీ యువకులకు ఉపాధి కల్పించేందుకు ఆలోచన చేస్తున్నానని ప్రజలు పూర్తి సహాయ సహకారాలు అందిస్తే వాటిని త్వరితగతిని మంజూరు చేయిస్తాను అన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ కర్నేన దీప, జెడ్పీటీసీ బెజ్జపురం రామారావు, వైస్ ఎంపీపీలు బుడుమూరు సూర్యరావు, కరణం కృష్ణం నాయుడు, ఎంపీడీవో ఉరిటి శ్రీనివాసరావు, తాసిల్దార్ జే.ఈశ్వరమ్మ, వివిధ శాఖల అధికారులు, డాక్టర్లు సర్పంచులు, ఎంపీటీసీలు సిబ్బంది పాల్గొన్నారు.

# నదీ తీర ప్రాంతాల్లో యంత్రాంగం అప్రమత్తం కావాలి

## - ఎంఎల్ఏ కూన రవికుమార్



బూర్జ, సెప్టెంబర్ 8 (వార్త): నాగావళి నదీ తీర ప్రాంతాల్లో ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆమదాలవలస శాసనసభ్యులు కూన రవికుమార్ ఆదేశించారు. ఆదివారం మండల కేంద్రమైన బూర్జ గంగు వీధిలో నాగావళి నదిలో నీటి ప్రవాహాన్ని పరిశీలించారు. ప్రస్తుతం ఎగువ ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తుండడం వలన నాగావళి నది ఉగ్రరూపం దాల్చి వరదలు సంభవించే పరిస్థితి ఉంటుందన్నారు. బూర్జలో కరకట్టలు లేకపోవడం వలన నాగావళి నది నీరు గ్రామంలోకి వచ్చే అవకాశం ఉందని, ఏ క్షణంలో ఏం జరుగుతుందోనన్న భయంతో నాగావళి నదీ తీర ప్రాంత ప్రజలు భయాందోళనకు గురవుతున్నారన్నారు. రెవెన్యూ అధికారులతో పాటు ఇతర సిబ్బంది కూడా ఎల్లవేళలా ఆ ప్రాంతాల్లో అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందివ్వాలన్నారు. అవసరమైతే లోతట్టు ప్రాంత ప్రజలను తరలించేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. ఆయనతోపాటు తెలుగుదేశం పార్టీ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆనేపు రామకృష్ణ నాయుడు, టిడిపి నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# ప్రగతిశీల కార్మిక సమాఖ్య నూతన కార్యవర్గం ఎన్నిక




పలాస సెప్టెంబర్ 8, (వార్త): ప్రగతిశీల కార్మిక సమఖ్య శ్రీకాకుళం జిల్లా రెండో మహాసభ సందర్భంగా 16 మందితో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. జిల్లా అధ్యక్షులుగా మద్దిలి ధర్మారావు, ఉపాధ్యక్షులుగా కారి పురుషోత్తం, జి.కుర్మరావు, ప్రధాన కార్యదర్శిగా పుచ్చ దుర్యోధన, సహాయ కార్యదర్శిగా కుత్తం ఢిల్లి రావు, మామిడి గణపతి, కోశాధికారి దేవాడ నారాయణమూర్తి, కార్య వర్గ సభ్యులు మజ్జి పాపరావు, ఎం.రాజారావు, ఎస్.ఈశ్వరరావు, ఎం.షణ్ముఖరావు, అందాల కోటి, తెలుకల ఋషికేశవరావు, బి.మోహనరావు తదితరులను నూతన కమిటిగా ఎన్నుకోవడం జరిగింది.

# భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలి

## మత్స్య కారులు వేటకు వెళ్లవద్దు

## రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి అచ్చెన్నాయుడు

శ్రీకాకుళం, సెప్టెంబర్ 8 (వార్త): భారీ వర్షాల నేపథ్యంలో శ్రీకాకుళం జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య శాఖామాత్యులు కింజరాపు అచ్చెన్నాయుడు సూచించారు. శ్రీకాకుళం జిల్లాలోని వంశధార, నాగావళి నదులకు వరద ప్రవాహం పెరిగే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని, పరివాహక ప్రాంతాల్లో అధికారులు పూర్తి అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. సముద్ర తీర ప్రాంతాల్లో ప్రజలను సైతం అప్రమత్తం చేయాలని, మత్స్యకారులు వేటకు వెళ్లకుండా తగు చర్యలు తీసుకోవాలని మత్స్య శాఖ అధికారులను మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు. వ్యవసాయ, రెవెన్యూ, విద్యుత్ శాఖల అధికారులతో పాటు అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ప్రజలు అవసరం ఉంటేనే బయటకు రావాలని, సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.



# అసంఘటిత కార్మికుల కోసం ఐక్య పోరాటాలు జరగాలి

## రద్దు చేసిన కార్మిక చట్టాలపై ఉద్యమం తప్పదు

## సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

## పికెఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ కె.మస్తాన్





పలాస సెప్టెంబర్ 8 (వార్త): పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిందని, రద్దు చేసిన కార్మిక చట్టాల కోసం ఉద్యమం జరగాలని, అలాగే సమానం పనికి సమానం వేతనం ఇవ్వాలని ప్రగతి శీల కార్మిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఎస్కె మస్తాన్ అన్నారు. ఈ మేరకు పలాస మండలం బొడ్డపాడు గ్రామంలోని ఆమరవీరుల మందిరం వద్ద ఆదివారం ప్రగతి శీల కార్మిక సమాఖ్య జిల్లా మహా సభ సందర్భంగా ఆయన మాట్లాడారు. పోరాటాలు ద్వారా 44 చట్టాలు సాధించుకుంటే పాలకులు ఆ చట్టాలను రద్దు చేశారని, నాలుగు కోడ్లుగా చేసారని అన్నారు. పనిగంటలను 8 నుంచి 12 గంటలకు పెంచి కార్మికులు శ్రమను దోచుకొంటున్నారని ఆరోపించారు. అడవుల్లో నివసించే ఆదివాసులను అడవులు నుంచి వెళ్ళ గొట్టేందుకు మోడీ సర్కార్ కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ఆపరేషన్ కగార్ పేరుతో జనవరి నుంచి ఇప్పటి వరకు వందల మంది ఆదివాసులను, మావోయిస్టులను పోలీసులు భూటకపు ఎదురు కాల్పులు పేరుతో హత్యలు చేసారని ఆరోపణలు చేసారు. రాష్ట్రనేత అన్న పూర్ణ మాట్లాడుతూ మహిళలు విధులు నిర్వహిస్తున్న చోట రక్షణ లేకుండా పోయిందని అన్నారు. బెంగాల్లో మహిళా డాక్టర్పై జరిగిన అత్యాచార హత్య సంఘటన దేశ వ్యాపితంగా ఉద్యమాలు జరిగాయని, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి రోడ్డు పైకి వచ్చి న్యాయం చేయాలని అడిగితే మరి ఎవరు బాధితురాలికి న్యాయం చేస్తారని ప్రశ్నించారు. కళా మండలి కళాకారులు విప్లవ పోరాట పాటలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. దేవాడ నారాయణ మూర్తి అధ్యక్షతన జరిగిన సభలో రాష్ట్ర కార్యదర్శి బి.కొండా రెడ్డి, జిల్లా కార్యదర్శి పుచ్చ దుర్యోధన, మద్దిల ధర్మారావు, కుల నిర్మూలన సమితి జిల్లా నేత బెల్లమర ప్రభాకర్, డిటిఎఫ్ నేత కొత ధర్మారవు, ఎ.బిమ, జిల్లా అధ్యక్షులు జోగి కోదండ రావు, దున్న గోవిందం, టి.శ్రీనివాసు, బొడ్డపాడు యువజన సంఘం అధ్యక్షులు తామాడ క్రాంతి, ఎబిఎం నేత మాజీ సర్పంచ్ తామాడ త్రిలోచన, రైతు సంఘం నేత దాసరి శ్రీరాములు, బొడ్డు సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

# గంజాయి కేసులో 9మంది ముద్దాయిలు అరెస్టు

**22 కిలోల గంజాయితోపాటు 2 ద్విచక్ర వాహనాలు, 4 సెల్ ఫోన్లు స్వాధీనం**

**జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి**





శ్రీకాకుళం క్రైం, సెప్టెంబర్ 08, (వార్త): శ్రీకాకుళం ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయితో పట్టుబడిన గంజాయి ముఠా యొక్క కేసు వివరాలను జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి ఆదివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన పత్రిక సమావేశంలో వెల్లడించారు. శ్రీకాకుళం ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో 7వ తేదీ న శనివారం నాడు పొన్నాడ బ్రిడ్జి ప్రక్కన సాయి గిరి గుడి రోడ్డువద్ద గంజాయి కలిగి ఉండి, రెండు ద్విచక్ర వాహనాలలో ప్రయాణిస్తూ పట్టుబడిన నలుగురు నిందితులను అరెస్టు చేసారు. వారి వద్దనుండి 5 కిలోల గంజాయిని, రెండు ద్విచక్ర వాహనాలను, మూడు సెల్ ఫోన్‌లను శ్రీకాకుళం ఒకటవ పట్టణ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వారి నుంచి దర్యాప్తులో లభించిన సమాచారంపై శ్రీకాకుళం రూరల్ సిఐ, మధ్య వర్తుల సమక్షంలో, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్, ఇతర పోలీసు సిబ్బంది, రెవెన్యూ అధికారులతో కలిసి శ్రీకాకుళం వాంబే కాలనీ దగ్గరలోని డచ్ బంగాళా వద్ద మరో ఐదుగురు నిందితులను అరెస్టు చేసారు. వారి వద్ద నుండి 17 కిలోల గంజాయిని ఒక మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకొని, మొత్తం తొమ్మిది మంది కలిసి గంజాయి వ్యాపారం చేస్తున్న నిందితుల నుండి 22 కేజీల గంజాయిని, రెండు ద్విచక్ర వాహనాలను, 4 సెల్ ఫోన్‌లను సీజ్ చేసి, స్వాధీనం చేసుకున్నారు. సదరు వ్యాపారస్తుల నుండి గంజాయిని పీల్చే వ్యసనానికి లోబడిన గంజాయి పీల్చే ఎనిమిది మంది వ్యక్తులను కూడా పట్టుకోవడం జరిగిందని తెలిపారు.

శ్రీకాకుళం నగరంలోని మహాలక్ష్మినగర్ కాలనీకి చెందిన వల్లంశెట్టి చందు, మొండేటి వీధికి చెందిన కోలా అరుణ్ కుమార్, మండల వీధికి చెందిన సైలాడ వేణు గోపాలరావు, రెడ్డిక వీధికి చెందిన కొల్లి యశోదరావు, కొత్త దమ్మల వీధికి చెందిన చీకటి యోగేశ్వరరావు, మహాలక్ష్మినగర్ కాలనీకి చెందిన జామి మోహన్ కృష్ణ, పెద్దరెల్లివీధికి చెందిన జలగడుగుల కృష్ణవంశీ, ఒడిశా రాష్ట్రం కోరాపుట్ జిల్లా, పొత్తంగి బ్లాక్ , కందిలి గ్రామానికి చెందిన హరీష్ గుంత లను పట్టుకున్నట్లు ఎస్పీ తెలిపారు. అలాగే గంజాయి సేవించే కిల్లంశెట్టి నిఖిల్, కనుకుర్తి పెరిన్ కుమార్, తుపాకుల సువార్త, సీరపు కౌశిక్ రెడ్డి, జలగడుగుల జయవర్ధన, బొడ్డేపల్లి ఢిల్లేశ్వర రావు, గంటల యస్వంత్, గంటల సత్యా తేజ లను అదుపులోకి తీసుకున్నారు.

కేసు పూర్వాపరాలు:

ఒడిశా రాష్ట్రం కోరాపుట్ జిల్లా, పొత్తంగి బ్లాక్ కందిలి గ్రామానికి చెందిన హరీష్ గుంత అనే గంజాయి వ్యాపారి, అదే గ్రామానికి చెందిన బంక జోసెఫ్ అనేవ్యక్తితో కలసి, ఒడిషా రాష్ట్రం, బూరుగులపాడు గ్రామస్తుడైన సీనా అనే గంజాయి సాగు చేసే వ్యక్తి వద్దనుండి తక్కువ ధరకు అనగా కేజీ గంజాయి ని రూ. 3,000/- లకు కొనుగోలు చేసి, శ్రీకాకుళం కు చెందిన వల్లంశెట్టి చందుకి, సైలాడ వేణుగోపాలరావుకి, కొల్లి యశోదారావుకి, అందాల సాయి నిఖిల్ కి, చీకటి యోగేశ్వరరావుకి, జామి మోహన కృష్ణ కి,జలగడుగుల కృష్ణవంశీకి, జలగడుగుల వికాస్ వంటి మరికొంతమంది నమ్మకమైన వ్యక్తులకు ఒక కేజీ గంజాయిని రూ.5,000/- లకు అమ్ముతూ లాభాలు సంపాదిస్తున్నట్లుగా, వారి ఆర్డర్లపై , హరీష్ గుంత, బంక జోసెఫ్‌లు, గంజాయిని వారి వద్దకు తీసుకు వచ్చి అప్పగిస్తున్నట్లు దర్యాప్తులో వెల్లడైందన్నారు. అనంతరం శ్రీకాకుళానికి చెందిన సదరు వల్లంశెట్టి చందు ఇతరులు, గంజాయి పీల్చడం అలవాటుపడిన వారికి 30 గ్రాములు గంజాయిని రూ.400/- లకు అమ్ముతున్నట్లు, తద్వారా, అధిక లాభాలు పొందుతున్నట్లుగా తేలిందని తెలిపారు. ఇందులో కొందరిని ఇంకా అదుపులోనికి తీసుకోవలసి ఉన్నట్లుగా వెల్లడించారు. గంజాయి కేసులో 9 మంది గంజాయి అమ్మే నిందితులను అరెస్టు, ఏడుగురు గంజాయి వినియోగం చేసే వ్యక్తులను పట్టుకుని, 22 కిలోల గంజాయి, 2 మోటార్ సైకల్ లను, 4 మొబైల్ ఫోన్ లను సీజ్ చేసి శ్రీకాకుళం ఒకటవ పట్టణ పోలీసులు స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. గంజాయి వ్యాపారం చేసే 9 మంది నిందితులను రిమాండుకు తరలించుచున్నట్లుగా జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర్ రెడ్డి తెలిపారు. గంజాయి వినియోగం చేసే వ్యక్తులను వారి తల్లి దండ్రుల సమక్షంలో గానీ, డి అడిక్షన్ రిహాబిలిటేషన్ కేంద్రాల ద్వారా గాని కౌన్సెల్లింగ్ చేయడం జరుగుతుందని తెలిపారు.

తల్లి దండ్రులుకు సూచన:

తల్లిదండ్రులు నిత్యం పిల్లల ప్రవర్తనపై ఎప్పుడు పరిశీలించాలని వారి నడవడిని గమనించాలని పేర్కొన్నారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల అనేక దుష్ప్రభావాలు కలుగుతాయని యువత ఈ విషయాన్ని గమనించి మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని కోరారు. ప్రజలు ఈ గంజాయి క్రయవిక్రయాలు, రవాణా వినియోగం వంటి సమాచారాన్ని సంబంధిత పోలీసులకు తెలపాలని, అటువంటి వారి వివరాలు గోప్యంగాఉంచుతామని తెలిపారు. తల్లి దండ్రులు వారి పిల్లలను ఎప్పటికప్పుడు కనిపెడుతూ ఉండాలని, చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా చూసుకోవాలని, కౌన్సెల్లింగ్ చేస్తూ ఉండాలన్నారు. ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు బానిసలై భవిష్యత్తును పాడు చేసుకోకూడదని ఈ సందర్భంగా ఎస్పీ కె.వి.మహేశ్వర్ రెడ్డి శ్రీకాకుళం జిల్లా ప్రజలను, యువతను కోరారు. గంజాయి అక్రమ రవాణకు పాల్పడినా, విక్రయించినా, గంజాయి సేవించినా కఠినంగా వ్యవహరిస్తున్నామని, అటువంటి వ్యక్తులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. చట్టపరంగా హిస్టరీ సీట్స్ తెరవడం జరుగుతుందన్నారు. రెండో సారి పట్టుబడినట్లైతే కేసు నమోదు చేసి చట్ట పరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

ప్రతిభకు ప్రశంస:

గంజాయి ముఠాను పట్టుకోవడంలో క్రియాశీలంగా వ్యవహరించిన యస్.బి. ప్రత్యేక బృందాల సిబ్బంది సిహెచ్ వివేకానంద, శ్రీకాకుళం సిఐ కె. పైదిపునాయుడు, పోలీసు సిబ్బంది ముద్దా జగదీష్, సూరి బాబు, రవికుమార్ లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి ప్రశంసించారు.

## శ్రీకాకుళం

# యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉండాలి

**- వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశం**

శ్రీకాకుళం, సెప్టెంబర్ 08, (వార్త): వాతావరణంలో వస్తున్న అనూహ్య మార్పుల రీత్యా రానున్న రెండు రోజులలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలంతా అవసరం అయితే తప్ప బయటకు రావొద్దని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు విన్నవించారు. జిల్లాలో విస్తరంగా వర్షాలు కురుస్తున్నందున జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని అధికారులను వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సూచించారు. వైద్య,రెవెన్యూ,పోలీసుశాఖలతో పాటు ఇతర ఇతర ముఖ్య శాఖల అధికారులు అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రధానంగా వాతావరణ పరిస్థితులు అననుకూలం గా ఉన్నందున సముద్రం అల్లకల్లోలంగా ఉన్నందున మత్స్యకారులు వేటకు వెళ్లరాదని సూచించారు.ఎక్కడ కూడా ప్రాణ,ఆస్తి నష్టం జరగకుండా ముందుస్తుగా అన్ని ఏర్పాట్లూ చేయాలని సూచించారు. అవసరమున్న చోట ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. అవసరమైతే తప్ప ప్రజలకు బయటకు రాకుండా ఉండాలని కోరారు. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం..రేపు రాత్రికల్లా ఒడిశాలోని పూరీ,పశ్చిమబెంగాల్ లో దిఘ సముద్రం మధ్య తీరం దాటుతుటుందని..ఈ నేపథ్యంలో రానున్న రెండు రోజుల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని,అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లా కేంద్రంలో కంట్రోల్ రూమ్ అందుబాటులో ఉంచామని,అత్యవసరమైన వారు సంప్రదించాలని కోరారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తో ఎప్పటికప్పుడు ఫోన్లో మాట్లాడుతూ క్షేత్ర స్థాయి సమాచారం అడిగి తెలుసుకుంటున్నారు.



# ప్రైవేటు వైద్యం.. ప్రభుత్వం జీతాలు..

## ఇది కొందరు వైద్యులు తీరు...






పలాస సెప్టెంబర్ 8 (వార్త): ప్రభుత్వం ఏటా కోట్లాది రూపాయలు వైద్యం కోసం వ్యయం చేస్తుంటే ఆచరణలో సర్కార్ వైద్యం అంత అంత మాత్రమే అందుతుంది అని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలాస కాశీబుగ్గ లోని కొందరు డాక్టర్లు సర్కార్ వద్ద జీతాలు తీసుకుని ప్రయివేట్ గా ఆసుపత్రులు నిర్వహిస్తూ వైద్యం చేస్తున్న రన్న ఆరోపణలు ఉన్నాయి. నిబంధనలు మేరకు ఉదయం పదిగంటల నుంచి మధ్యాహ్నం రెండు వరకు అలాగే సాయింకా లము నాలుగు నుంచి తొమ్మిది వరకు ఆయా వ్యాధులకు వ్యాధులకు సంబంధించిన వైద్యులు అందుబాటులో ఉండాల్సింది.

అయితే అందుకు ఇక్కడ ఆసుపత్రిలో జరుగుతుంది. సర్కార్ ఆస్పత్రిలో వైద్యం చేసుకునేందుకు వెళ్లిన రోగులకు ఇక్కడ వైద్యం అందించక పోగా వారు ఏర్పాటు చేసుకున్న ప్రైవేట్ ఆస్పత్రికి రమ్మని పిలుస్తున్న ఆరోపణలున్నాయి. పలాస ప్రభుత్వ ఆసుపత్రి పై పర్యవేక్షణ లేకపోవడం వలన ఇక్కడికి వచ్చి విధులు నిర్వహించాల్సిన వైద్యులు కొంతమంది తమకు నచ్చిన విధంగా వ్యవహరిస్తున్నరన్న ఆరోపణలు వైద్యులపై ఉన్నాయి. ఉన్నతాధికారులు తనిఖీలు నిర్వహించడం లేదన్న విమర్శలు ఉన్నాయి.

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



# దేశ కీర్తిని ఇనుమడింపజేయాలి




**- క్రీడాకారులకు కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు సూచన**

**- రాజమండ్రిలో సౌత జోన్ అంతర్రాష్ట్ర బాడ్మింటన్ టోర్నీ ప్రారంభం**






**రాజమండ్రి, సెప్టెంబర్ 8(వార్త):** జాతీయ, అంతర్జాతీయ వేదికలపై సత్తా చాటే క్రీడాకారులపైనే దేశ కీర్తి ఆధారపడి ఉందని కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్ సూచించారు. రాజమండ్రిలో యూనిక్స్ కంపెనీ సహకారంతో నిర్వహిస్తున్న సౌత్ జోన్ అంతర్రాష్ట్ర బాడ్మింటన్ టోర్నీని ఆయన ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన క్రీడాకారులతో కరచాలనం చేసి, వారిని ప్రోత్సహించారు. అనంతరం మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో సహకారం అందిస్తున్నాయని తెలిపారు. రాష్ట్రం తరఫున కూడా బాడ్మింటన్ క్రీడను ప్రోత్సహించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని పేర్కొన్నారు. బాడ్మింటన్‌లో ఒలింపిక్స్ స్థాయిలో దేశానికి పతకాలు అందించిన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఎంతో ఖ్యాతి సాధించిందని గుర్తు చేశారు. క్రీడాకారులంతా మరింతగా తమ ప్రతిభ చాటాలని ప్రోత్సహించారు. రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖామంత్రి కందుల దుర్గేష్, క్రీడా మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.














జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

## శ్రీకాకుళం

# వరదల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



### - సురక్షిత ప్రాంతాలకు తరలి రావాలి
### - ఎమ్మెల్యే గొండు శంకర్ పిలుపు
### - కుందువానిపేటలో శిధిలమైన ఇళ్లు పరిశీలన


శ్రీకాకుళం, **సెప్టెంబర్ 8(వార్త):** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడిన ప్రభావంతో గత రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయని ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ సూచించారు. రూరల్ మండలంలోని కుందువానిపేటలో హుదూద్ ఇళ్లను ఆదివారం ఆయన పరిశీలించారు. స్లాబులకు పూర్తిగా పెచ్చులూడిపోయి వర్షపు నీరు ఇళ్లల్లోకి కారిపోతుండడాన్ని ఆయన గమనించారు. కూలిపోయేందుకు భవనాలు సిద్ధంగా ఉన్నాయని తమను ఆదుకోవాలని ప్రజలంతా ఎమ్మెల్యేను వేడుకున్నారు. రోజంతా వర్షాలు కురుస్తున్నందున ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని ఎమ్మెల్యే సూచించారు. అధైర్యపడవద్దని త్వరలోనే మీ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. వర్షాల కారణంగా ఎటువంటి ప్రాణ నష్టం జరగకూడదని, శిథిల భవనాల్లో ఉన్నవారిని అప్రమత్తం చేయాలని వారికి చెప్పారు. జోరు వానను సైతం లెక్కచేయక ప్రజలను రక్షించేందుకు ఆయన కుందువానిపేటలో పర్యటించడంపై పలువురు కృతజ్ఞతలు తెలుపు కుంటున్నారు. ప్రమాదం జరగకముందే ప్రజలను అప్రమత్తం చేయడమే నిజమైన నాయకుడు లక్షణమని, ఆ నాయకత్వ లక్షణాలు ఉన్న ఎమ్మెల్యే శంకర్ తమతో ఉండడంతో తమ అదృష్టమని ప్రజలంతా శంకర్ కు అభినందనలు తెలుపుతున్నారు.

# ఓం గం గణపతయే నమః

### - డిసిసిబి కాలనీలోని వినాయక విగ్రహాన్ని దర్శించుకున్న కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్
### - సీఎం సహాయ నిధికి రూ.20వేలు అందించిన కమిటీ సభ్యులు

శ్రీకాకుళం, **సెప్టెంబర్ 8(వార్త):** ఓం గం గణపతయే నమః, వినాయక విఘ్నాలు తొలగించవయ్యా అంటూ కేంద్ర పౌరా విమానయాన శాఖ మంత్రి కిందిరాపు రామ్మోహన్ నాయుడు, శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ కోరుకున్నారు. నగరంలోని డిసిసిబి కాలనీ వెంకటేశ్వర ఆలయం వద్ద ఏర్పాటుచేసిన మండపంలోని వినాయక విగ్రహాన్ని ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు విజయవాడ వరదల్లో చిక్కుకొని ఇబ్బందులు పడుతున్న ప్రజల సహాయార్థం 20 వేల రూపాయల చెక్కును సీఎం సహాయ నిధికి కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, ఎమ్మెల్యే గొండు శంకర్ చేతుల మీదుగా అందజేశారు.

ఈ సందర్భంగా కేంద్రమంత్రి, ఎమ్మెల్యే మానవత్వంతో స్పందించిన డాక్టర్ జి సురేష్ కుమార్ బృందాన్ని అభినందించారు. జిల్లాలో ఎంతోమంది వరద బాధితుల సహాయం కోసం స్పందిస్తుండడం అభినందనీయమని చెప్పారు. తోటి మనిషికి సహాయపడడంలోనే నిజమైన సంతృప్తి ఉంటుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



Printed and published on behalf of CHOWDARI and printed at RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam. srikakulam dist. ANDHRAPRADESH STATE 532001 published at RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam dist ANDHRAPRADESH STATE 532001 Editor: Chowdari Pramod E-mail:jatheeyavaartha @gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:016413

జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

# జాతీయ వార్త

తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త

తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు

ఆదివారం | 21-07-2024 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 78 పేజీలు: 8 వెల : రూ.7

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## వైసీపీ రెడ్డిక విభాగం రాష్ట్ర అధ్యక్షునిగా 'దుక్క'



ఇచ్ఛాపురం, సెప్టెంబరు 8(వార్త): వైస్సార్సీపీ రెడ్డిక విభాగం రాష్ట్ర అధ్యక్షునిగా దుక్క లోకేశ్వరరెడ్డిని నియమించారు. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలు వడ్డాయి. గతంలో లోకేశ్వరరెడ్డి రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్‌గా రెండు పర్యాయాలు పనిచేశారు. తన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తానని ఆయన తెలిపారు.

## వైసీపీ క్రిస్టియన్ విభాగ రాష్ట్ర అధ్యక్షుడికి శుభాకాంక్షలు



ఇచ్ఛాపురం, సెప్టెంబరు8(వార్త): వైస్సార్సీపీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులుగా జాన్ వెస్లీ నియమితులయ్యారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు ప్రతి అన్వేష్..ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కలిసి పని చేస్తామని చెప్పారు.



ఇచ్ఛాపురం, సెప్టెంబరు8(వార్త): ప్రథమ గణాధిపతి విఘ్నేశ్వరుడు పూజలు ఘనంగా నిర్వహించారు. వినాయక చవితి సందర్భంగా స్థానిక హాస్పిటల్ రోడ్ లో ఏర్పాటు చేసిన 18 అడుగుల భారీ వినాయక విగ్రహం ఆకట్టుకుంది. స్వర్ణ భారతి స్కూల్‌లో 10వ తరగతి విద్యార్థులు వినాయక చవితి వేడుకలు నిర్వహించారు. రూరల్ పోలీస్‌స్టేషన్లో ఎస్ఐ శ్రీనివాసరావు పూజలు జరిపారు. రత్తకన్నలో వినాయక పూజలు చేశారు.





మందస, సెప్టెంబరు 8 (వార్త):ప్రథమ పూజితుడు విఘ్ననాయకుని వేడుకలు మండలంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ప్రత్యేకంగా వేసిన పందిర్లు, డెకరేషన్లు ఆకట్టుకున్నాయి. మందస, హరిపురం, ఉద్దానం, మైదానం, పల్లవు, గిరిజన ప్రాంతాల్లో వినాయక చవితి వేడుకలను నిర్వహిస్తున్నారు. మందసలోని శ్రీవాసుదేవుని సన్నిధిలో సూత్రవతీ సమేతంగా శ్రీవిష్వక్సేనస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు, వేదపండితులైన గోపినంబాళ్ల దాసుకూర్మాచార్యులు ఆధ్వర్యంలో అభిషేకములు, అర్చనలు జరిపారు. 14వ శతాబ్దం నుంచి విశ్వక్సేనుడు ఈ ఆలయంలోకి వేంచేశారని కూర్మాచార్యులు చెప్పారు. ఉదయం నుంచే శ్రీవాసుదేవునికి కూడా ప్రత్యేక అలంకృతుని చేసి, భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.



# గం..గం..గణేశా..!

■ ఘనంగా వినాయకచవితి వేడుకలు ■ గ్రామ..గ్రామాన మంటపాలు ■ భక్తి,శ్రద్ధలతో పూజలు ■ సందడిగా పల్లెలు ■ వెల్లివిరిసిన ఆధ్యాత్మికత



సంతబొమ్మాళి, సెప్టెంబరు8(వార్త): సంతబొమ్మాళి మండలంలో గణపతి నవరాత్రులను పురస్కరించుకొని వేడుకలను శనివారం ఘనంగా ప్రారంభించారు. ప్రతి గ్రామంలో మండపాల వద్ద ప్రత్యేక అలంకరణ చేశారు. నౌపడ, భావనపాడు, మర్రిపాడు, దండు గోపాలపురం, సంతబొమ్మాళి, బోరుభద్ర, మేఘవరం లక్కివలస, ఉమ్మిలాడా, మూలపేట తదితర అన్ని గ్రామాలలో భక్తులతో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు గణనాథుని పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు అందుకున్నారు. రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించిన మండపాల్లో ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వాహకులు ఏర్పాటు చేస్తున్నారు. తొలి రోజు పూజా కార్యక్రమంలో పలు మండపాల్లో చిన్నారులకు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, డ్యాన్సులు, ఆటల పోటీలు నిర్వహించారు. భావనపాడులో తొలిరోజు నుంచే అన్నదానం చేపట్టారు. నౌపడ బజారువీధిలో ఆదివారం భారీ అన్నదానం జరిపారు.





ఎల్ఎన్ పేట, సెప్టెంబరు 8(వార్త): వినాయక చవితిని పురస్కరించుకొని ఎల్ఎన్ పేట మండలంలోని అన్ని గ్రామాల్లో గణేశుని విగ్రహాలు కొలువయ్యాయి. ఈ ఏడాది గ్రామాల్లో భారీ విగ్రహాలను ప్రతిష్టింపజేసి, లైటింగ్‌లు ఏర్పాటు చేసి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.

### అనాథాశ్రమంలో

సోంపేట, సెప్టెంబరు8(వార్త): సోంపేట శివారులో ఉన్న సీతయ్య ఫౌండేషన్ అనాథాశ్రమంలోని పిల్లలు శనివారం గణేష్ పూజలు భక్తి,శ్రద్ధలతో నిర్వహించారు. ఫౌండేషన్ నిర్వాహకులు గుల్ల రమేష్, మోహనరావు పాల్గొన్నారు.



### వేడుకల్లో పాల్గొన్న మామిడి శ్రీకాంత్

ఎల్ఎన్ పేట, సెప్టెంబరు8 (వార్త): కొత్తూరు, మండల పరిధిలోని పలు గ్రామాల్లో నిర్వహించిన వరసిద్ధి వినాయక ఉత్సవాల్లో వైకాపా రాష్ట్ర తూర్పు కాపు అధ్యక్షులు మామిడి శ్రీకాంత్ పాల్గొన్నారు. మెట్టూరు బిట్టు 3లో ఏర్పాటుచేసిన విగ్రహానికి ఆయన ప్రత్యేక పూజలు చేశారు.







### దుర్గమ్మ కాలనీ 3వ వీధిలో ..

పాతపట్నం, సెప్టెంబరు8(వార్త): వినాయకచవితి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మధ్యాహ్నం పాతపట్నం పరిధిలోని దుర్గమ్మ కాలనీ 3వ వీధిలో అన్నదాన కార్యక్రమాన్ని కమిటీ సభ్యులు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పరిసర ప్రాంత ప్రజలు పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.





### శ్రీముఖలింగంలో...

జలుమూరు, సెప్టెంబరు8(వార్త): జలుమూరు మండలం శ్రీముఖలింగంలోని కళింగ వీధిలో వరసిద్ధి వినాయకుని నవరాత్రులు సందర్భంగా అన్నదానం ఏర్పాటు చేశారు. పెద్ద ఎత్తున భక్తులు వచ్చి ప్రసాదం స్వీకరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ టి.సతీష్, చి.కేశవ కె.కొండయ్య, ఎస్.వేణు, కె.ప్రసాద్, కె.శ్రీను, జి.కర్ణవీరుడు, కళింగ వీధి కమిటీ సభ్యులు, కళింగ వీధి యూత్, మహిళలు పాల్గొన్నారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## వరద బాధితులను అందరూ ఆదుకోవాలి

సోంపేట, సెప్టెంబరు 8(వార్త): వరద బీభత్సంతో విజయవాడ, గుంటూరు ప్రాంతాల్లో భారీ ఆస్తి, ప్రాణ నష్టం జరగడంపై సంఘ సేవకురాలు డాక్టర్ సీపాన గుణవతి ఆందోళన వ్యక్తం చేశారు. పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి తమకు తోచిన సహాయం అందించాలని ఆమె పిలుపునిచ్చారు. ప్రజలను సమస్యల నుంచి కాపాడడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న కృషి ప్రశంసనీయమని అన్నారు. పారిశ్రామికవేత్తలు, సినిమా తారలు చేస్తున్న ఆర్థికసాయం అభినందనీయమన్నారు. మానవత్వ దృక్పథంతో ఆలోచిస్తే, ఈ కష్టం నుంచి వారిని గట్టెక్కించగలమని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. కొంతమంది రాజకీయ నాయకులు తమ వెకిలిచేష్టలతో బాధితులను నొప్పిస్తే, తగు మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.





### శ్రీముఖలింగేశ్వర స్వామి దేవస్థానం వద్ద ..

జలుమూరు, సెప్టెంబరు8(వార్త): శ్రీముఖలింగంలోని శ్రీముఖలింగేశ్వర స్వామి దేవస్థానం వద్ద భారీ వర్షం కురిసింది. దీంతో వీధులన్నీ జలమయమయ్యాయి. డ్రైనేజీ అస్తవ్యస్తంగా ఉండడంతో ఆయా ప్రాంతాల్లో రోడ్లపై నీరు నిలిచింది. తుఫాను ప్రభావంతో మరికొన్ని రోజులు వర్షం పడే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వారు కోరారు.

### అలకల్లోలం

పోలాకి, సెప్టెంబరు8(వార్త): సముద్రం అల్లకల్లోలంగా కనిపిస్తోంది. జిల్లాలో సుమారు 192 కిలోమీటర్ల మేర సముద్ర తీర ప్రాంతం ఉంది. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో పాటు అల్పపీడనం కొనసాగుతుండడంతో సముద్రపు అలలు ఒడ్డుకు పెద్ద ఎత్తున తరలి వస్తున్నాయి. పోలాకి మండలం గుప్పిడిపేట వద్ద సముద్ర అలలు సుమారు 10 అడుగులు మేర ఉవ్వెత్తున లేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలంటూ అధికారులు ఆదేశాలు జారీ చేశారు.





### నీట మునిగిన రైల్వే అండర్ బ్రిడ్జి..

**నరసన్నపేట:** నరసన్నపేట మండలం చిక్కాలవలస వద్ద నిర్మించిన రైల్వే అండర్ బ్రిడ్జి నీట మునిగింది. చిన్నపాటి వర్షం పడినా ఇదే పరిస్థితి ఏర్పడుతుందని స్థానికులు వాపోతున్నారు. ఈ మార్గంలో సుమారు 22 గ్రామాల ప్రజలు రాకపోకలు కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం నీట మునిగిపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.



### నీట మునిగిన సర్వీస్ రోడ్డు..

నరసన్నపేట, సెప్టెంబరు8(వార్త): నరసన్నపేట పట్టణం గొట్టిపల్లి వెళ్లే రహదారిలో ఉన్న అండర్ బ్రిడ్జి వద్ద సర్వీస్ రోడ్డు నీట మునిగింది. గతంలో ఇక్కడే ఈ తరహా పరిస్థితి రావడంతో అధికారులు కొన్ని ఆక్రమణలు తొలగించారు. తిరిగి అవి మళ్లీ కబ్జాకు గురి కావడంతో మరోసారి నీరు నిల్వ చేరింది. సుమారు 20 గ్రామాలకు చెందిన ప్రజలు ఈ రహదారి గుండా వెళ్తుంటారు. వాళ్లంతా ఇబ్బంది పడుతున్నారు.

# వర్షం..జలమయం

● ఎడతెరిపి లేకుండా కురిసిన వాన ● పొంగి ప్రవహిస్తున్న నదులు ● నిండుతున్న వాగులు, వంకలు, చెరువులు ● నీట మునిగిన పొలాలు



నరసన్నపేట, సెప్టెంబరు8(వార్త): నరసన్నపేట మండలం శివనగర కాలనీలో వర్షపు నీరు నిల్వ చేరడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ఈ విషయాన్ని స్థానిక వార్డ్ మెంబర్ గొలివి రామారావు పంచాయతీ సిబ్బందికి వివరించారు. స్పందించిన ఈవో ద్రాక్షయిని పారిశుధ్య కార్మికులను పంపించి నీటిని మోటార్ ద్వారా బయటికి పంపించే ఏర్పాట్లు చేశారు.

### వంశధార నదిలో పెరుగుతున్న నీటిమట్టం

జలుమూరు, సెప్టెంబరు 8(వార్త): నరసన్నపేట నియోజకవర్గంలో జలుమూరు, నరసన్నపేట పోలాకి మండలలో ప్రవహిస్తున్న వంశధార నదీ ప్రవాహం ఆదివారం ఉదయం నాటికి నీటి ప్రవాహం పెరిగిందని స్థానిక కొబగాం, గెడ్డవానిపేట గ్రామస్థులు తెలిపారు. శనివారం ప్రవాహం తక్కువగా ఉందని, ఆదివారం ఉదయానికి దీని ప్రవాహం పెరిగిందని వివరించారు. ప్రస్తుత వాతావరణంలో పెరుగుతున్న వర్షాల కారణంగా ఇది మరింత పెరిగే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. నదీ పరీవాహక ప్రాంతాల్లో ఆనుకుని 25 కిలోమీటర్లు మేర గ్రామాలు ఉన్నాయన్నారు.





జలుమూరు, సెప్టెంబరు8(వార్త): నరసన్నపేట నియోజకవర్గంలో జలుమూరు, సారవకోట, పోలాకి, నరసన్నపేట మండలంలో భారీగా వర్షం కురుస్తోంది. తెల్లవారుజాము నుంచి పడుతున్న వానకు చెరువులు నిండుతున్నాయి. గతంలోనే వర్షాలు పడినా ఆశించిన మేర నీరు చెరువులకు చేంలేదు. తాజాగా వర్షాలకు భారీగా వరద నీరు వస్తుండడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భారీ వర్షాలు కొనసాగే అవకాశం ఉండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్లు సూచించారు. దీనికి తోడు వంశధార నదీ ఉగ్రరూపం దాల్చుతోంది.

### నేలకూలిన వృక్షం



ఎల్ఎన్ పేట, సెప్టెంబరు8(వార్త): బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండంతో కురుస్తున్న వర్షాలతో మల్లికార్జునపురం జంక్షన్లో జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న వృక్షం కూలింది. ఆ గ్రామానికి చెందిన శ్రీకాంత్ పాన్‌షాప్‌పై.. ఒక్కసారిగా భయంకరమైన శబ్దంతో చెట్టు ఒరిగింది. ఆ సమయంలో షాపులో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని గ్రామస్థులు అంటున్నారు. షాప్‌లో ఉన్న సామగ్రికి నష్టం వాటిల్లింది.

ఎల్ఎన్ పేట, సెప్టెంబరు 8(వార్త): బంగాళాఖాతంలో ఏర్పడిన వాయు గుండం కారణంగా కురుస్తున్న వర్షాలతో వంశధార నదీతీర గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని టీడీపీ మండల నాయకులు అన్నారు. ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఆదేశాల మేరకు ఆదివారం వారు నదీ తీర గ్రామాలైన దబ్బపాడు, వాడవలస, మిరియాపల్లి తదితర గ్రామాలలో పర్యటించి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో టీడీపీ మండల నాయకులు కె.కృష్ణమాచారి, వెలమల గోవిందరావు. అంపిలి పోలినాయుడు. నడిపిల్లి నారాయణరావు, శివ్వాల తేజేశ్వరరావు, జమ్మి మోహనరావు, కొమరాపు చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



### అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

పలాస, సెప్టెంబరు8 (వార్త): తుఫాన్ వల్ల ఉద్దానంలో ఆదివారం సాయంకాలం నుంచి భారీగా వర్షం కురవడంతో రైతులు, ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు పలాస ఆర్డీవో భరత్ నాయక్ ఒక ప్రకటన విడుదల చేశారు. తహసీల్దార్ సిబ్బంది కార్యాలయంలో ఉదయం తొమ్మిది గంటలకు అందుబాటులో ఉండాలి. సచివాలయ సిబ్బంది ఆయా సచివాలయాల్లో ఉండాలని ఆదేశాలు ఇచ్చారు. వైద్య సిబ్బంది గ్రామాల్లో అందుబాటులో ఉండాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు ప్రభుత్వ, ప్రయివేట్ విద్యా సంస్థలకు సెలవు ప్రకటించారు. ఈ జిల్లా ఆదేశాలు అమలు చేయాలని సూచించారు.

### అప్రమత్తంగా ఉండాలి

ఎల్ఎన్ పేట, సెప్టెంబరు8(వార్త): బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా కురుస్తున్న వర్షాలు వలన ప్రజలకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా అన్ని రకాల జాగ్రత్త చర్యలు తీసుకోవాలని మండల ప్రత్యేకాధికారి ఎం.కిరణ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. ఆదివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బందితో ఆయన సమీక్షించారు. వర్షాలను దృష్టిలో పెట్టుకొని సంబంధిత అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు సమీక్షించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో కాళీప్రసాద్, తహసీల్దార్ వైవీ పద్మావతి, ఈవోపీఆర్డీ పద్మజ, విద్యాశాఖ, పంచాయతీ సెక్రటరీలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




**పాతపట్నం:** పాతపట్నం నియోజకవర్గ పరిధిలో విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు సూచించారు. ఆదివారం ఆయన ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రజల భద్రతే ముఖ్యమని చాటి చెబుదామని పిలుపునిచ్చారు. నియోజకవర్గ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఎటువంటి అత్యవసర పరిస్థితులు ఏర్పడినా తమ కార్యాలయ టోల్ ఫ్రీ నెంబర్లు 6303045925, 9063970079, 8008717570, 8985808888, 9866107476, 9502514547కు ప్రజలు సంప్రదించాల్సిందిగా ఆయన కోరారు.



## గ్యాంగ్‌స్టర్ టీజర్ విడుదల

ఇచ్ఛాపురం, సెప్టెంబరు8(వార్త): గంజాయి, డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాల నేపథ్యంలో తీసిన గ్యాంగ్ స్టర్ సినిమా టీజర్‌ను సీఐ మీసాల చిన్నంనాయుడు శనివారం సాయంత్రం తన ఛాంబర్‌లో లాంచ్ చేశారు. ఇచ్ఛాపురానికి చెందిన ఎదురు రవికుమార్ రెడ్డి దర్శకత్వం వహించారు. ఆర్కియారీస్ స్టూడియో బ్యానర్ పై తీసిన సినిమాలో తేజ్ మహేంద్ర గ్యాంగ్‌స్టర్‌గా పాత్ర పోషించారు. నిర్మాతగా రుషికేశ్ రెడ్డి, సంగీతం నవీన్ లక్ష్మణ్, ఛాయా గ్రహణం తేజా శాంతికుమార్, ఎడిటర్‌గా అతుల్ రాజా, సాహిత్యం ఉప్పాడ దుర్గా ప్రసాద్ రెడ్డి అందించారు. ఈ నెల 13న ఈ చిత్రం స్థానిక రోటరీ హాల్ లో విడుదల చేయనున్నారు.



# కార్మిక చట్టాల కోసం ఐక్యంగా పోరాడాలి

■ ప్రగతిశీల కార్మిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు ఎస్‌కే మస్తాన్





సభలో మాట్లాడుతున్న ప్రగతిశీల కార్మిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు ఎస్‌కే మస్తాన్, హాజరైన కార్మికులు

పలాస, సెప్టెంబరు8(వార్త): కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన కార్మిక చట్టాల కోసం ఉద్యమించాలని ప్రగతిశీల కార్మిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు ఎస్‌కే మస్తాన్ పిలుపునిచ్చారు. పలాస మండలం బొడ్డపాడులోని ఆమరవీరుల మందిరం వద్ద ఆదివారం ఆ సమాఖ్య జిల్లా మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం పాలకులు అమలు చేయడం లేదని ఆరోపించారు. ఆదివాసులను అడవులు నుంచి వెళ్లగొట్టేందుకు మోడీ సర్కార్ కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రనేత అన్నపూర్ణ మాట్లాడుతూ మహిళలు విధులు నిర్వహిస్తున్న చోట రక్షణ లేకుండా పోయిందని అన్నారు. కళామండలి కళాకారులు విప్లవ పోరాట పాటలు అహుతులను ఆకట్టుకున్నాయి. దేవాడ నారాయణ మూర్తి అధ్యక్షతన జరిగిన సభలో రాష్ట్ర కార్యదర్శి బి.కొండారెడ్డి, జిల్లా కార్యదర్శి పుచ్చ దుర్యోధన, మద్దిల ధర్మారావు, కుల నిర్మూలన సమితి జిల్లా నేత బెల్లమర ప్రభాకర్, డీటీఎఫ్ నేత కోత ధర్మారావు, ఎ.భీమ, జిల్లా అధ్యక్షుడు జోగి కోదండరావు, దున్న గోవిందం, టి.శ్రీనివాసు, బొడ్డపాడు యువజన సంఘం అధ్యక్షులు తామాడ క్రాంతి, ఏబీఎం నేత మాజీ సర్పంచ్ తామాడ త్రిలోచన, రైతు సంఘం నేత దాసరి శ్రీరాములు, బొడ్డు సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

**నూతన కార్యవర్గం ఎన్నిక**

మహాసభ సందర్భంగా 16 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా మద్దిలి ధర్మారావు, ఉపాధ్యక్షులుగా కారి పురుషోత్తం, జి.కూర్మారావు, ప్రధాన కార్యదర్శిగా పుచ్చ దుర్యోధన, సహాయ కార్యదర్శులుగా కుత్తం ఢిల్లీరావు, మామిడి గణపతి, కోశాధికారిగా దేవాడ నారాయణమూర్తి కార్యవర్గ సభ్యులుగా మజ్జి పాపారావు. ఎం.రాజారావు. ఎస్.ఈశ్వరరావు. ఎం.షణ్ముఖరావు, అందాల కోటి, తెలుకల రుషికేశవరావు, బి.మోహన రావు తదితరులులను ఎన్నుకున్నారు.

## పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు



పాతపట్నం, సెప్టెంబరు8(వార్త):పచ్చని చెట్లు ప్రగతికి సోపానాలని, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పాతపట్నం మండల శ్రీ నీలమణి దుర్గా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా యూనియన్ అధ్యక్షుడు రావాడ అశోక్ కుమార్ అన్నారు. ఆదివారం అమ్మవారి ఆలయ ప్రాంగణంలో మండల విలేఖరులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు పెంచడానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో నీలమణి దుర్గా అమ్మవారి ఆలయ రికార్డ్ అసిస్టెంట్ సుదర్శనరావు, విలేఖరులు రవి, మోహన్, సుధా, గోపి, శ్రీను, సోమేష్, గోవింద్, భగవాన్, రమేష్, నరేష్, మణి, అనిల్, సంతోష్, ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సీపీఆర్‌తో ఒకరిని కాపాడిన వైద్యురాలు



నరసన్నపేట, సెప్టెంబరు8(వార్త): నరసన్నపేటలోని విద్యుత్ నగర్‌కు చెందిన చిన్నప్పన్న అకస్మాత్తుగా అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. అటుగా వెళ్తున్న ఫిజియో థెరపిస్ట్ సంధ్యారాణి విషయం తెలుసుకుని అక్కడికి వెళ్లారు. అతని గుండె ఆగిపోతోందని గుర్తించి వెంటనే సీపీఆర్ చేశారు. దీంతో చిన్నప్పన్న సాధారణ స్థితికి చేరుకున్నారు. కుటుంబసభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.

## మహిళా కానిస్టేబుల్ మృతి



నరసన్నపేట, సెప్టెంబరు 8 (వార్త) : నరసన్నపేటలోని జగన్నాథపురంలో నివాసం ఉంటున్న గుర్రాల అనూష అనే ఎస్ఈబీ మహిళా కానిస్టేబుల్ శుక్రవారం సాయంత్రం పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకున్న సంగతి విదితమే. ఈమె పరిస్థితి విషమించడంతో విశాఖలోని కేజీహెచ్ ఆసుపత్రికి శుక్రవారం రాత్రి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతి చెందారని ఎస్సై దుర్గాప్రసాద్ తెలిపారు. ఆమె తల్లి అన్నపూర్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు.

## శభాష్..!

● సొంత డబ్బులతో రహదారి బాగు చేసిన యువత



కొత్తూరు, సెప్టెంబరు 8 (వార్త) : వర్షాలకు కొత్తూరు పంచాయతీ నేతాజీ నగర్ కాలనీకి వెళ్లే రహదారి పూర్తిగా పాడైపోయింది. ఈ రహదారి మరమ్మతుల కోసం కాలనీ ప్రజలు ఎన్నో సార్లు రాజకీయ నాయకులకు, ప్రభుత్వ సంస్థలకు ఎన్ని అర్జీలు పెట్టినా ఫలితం లేకపోయింది. దీంతో కాలనీకి చెందిన హనుమాన్ యూత్ సభ్యులు వారి సొంత నిధులతో ట్రాక్టర్‌తో మట్టి వేయించి స్వచ్ఛందంగా కొంతమేర రోడ్డు మరమ్మతులు చేశారు. యువకులు చేసిన పనికి కాలనీవాసులు, గ్రామస్తులు ప్రశంసించారు.

## రెవెన్యూ రికార్డులు తరుమారు



జలుమూరు, సెప్టెంబరు8(వార్త): జలుమూరు మండలం శ్రీముఖలింగం గ్రామంలో రెవెన్యూ రికార్డుల్లో భూముల వివరాలన్నీ తారుమారు అయ్యాయి. దేవుడు మాన్యాలలో కొన్నింటిని జిరాయితీగా, జిరాయితీ భూములను దేవుడు మాన్యాలు అని చూపుతున్నారు. వీటిని సరిచేయాలని రైతులు కోరుతున్నారు. దీనిపై కలెక్టర్ గ్రీవెన్స్‌లో రైతులు ఫిర్యాదు చేయగా, ఆయన స్థానిక రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# గ్రామాల్లో ముమ్మరంగా పారిశుధ్య పనులు


చెత్తను తొలగించక ముందు..


చెత్తను తొలగించాక..

సోంపేట, సెప్టెంబరు8(వార్త): ప్రభుత్వపుణ్యమో, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ఆలోచనా విధానం ఏమో గాని గ్రామాల్లో పారిశుధ్య పనులు ఊపందుకున్నాయి. గ్రామాల్లోని చెత్తను తొలగిస్తున్నారు. దీంతో రహదారులు బాగు పడ్డాయి.

## రేపు బీఎస్ పురంలో క్విజ్ పోటీలు

మందస, సెప్టెంబరు 8 (వార్త): మందస మండలంలోని భైరిసారంగపురంలో ఈనెల 10న క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నట్టు శ్రీకృష్ణ యాదవ్ యూత్ ప్రతినిధులు తెలిపారు. ఒక పాఠశాల నంచి గరిష్ఠంగా మూడు జట్లుకు అవకాశం కల్పిస్తున్నామని, 6 నుంచి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు తంగతికి ఒకరు చొప్పున 5 గురు విద్యార్థులు ఉండాలన్నారు. తెలుగు, ఇంగ్లీషు, గణితం, సోషల్, జీకే, సీఏ, ఫొటోక్విజ్‌పై పోటీ ఉంటుందన్నారు. పాల్గొనదలిచే జట్లు 7095732405, 7673906370, 9502042531, 7337245233 అనే ఫోన్ల నంబర్లు వద్ద ఈ నెల 9వతేదీలోపు నమోదు చేసుకోవాలని కోరారు. విజేతలకు ప్రథమ, ద్వితీయ,తృతీయ బహుమతు లను రూ.5116,రూ.3116, రూ.2116లు, షీల్డ్ అందజేస్తామన్నారు.

## మందస, వీజీపురంల్లో 'ప్రేమతరు'



మందస, సెప్టెంబరు 8(వార్త): మందస, వీరగున్నమ్మపురంల్లో శ్రీసత్యసాయి ప్రేమతరు కార్యక్రమం జరిగింది. సాయి భక్తుల ఆధ్వర్యంలో సుమారు 250 మొక్కలు నాటారు. కార్యక్రమంలో హెచ్ఎం ఎస్.ఎర్రన్నాయుడు, పండి మల్లికార్జునరావు, బి.వెంకటరావు, మాధవరావు, గంగాధర్, సర్పంచ్ కర్రిగోపాలకృష్ణ, ఎస్ఎంసీ చైర్మన్ కుమారస్వామి, ఎంఈవో సీహెచ్ సత్యం, పలాస జోనల్ కన్వీ నర్ బమ్మిడి బైరాగి, మందస సమితి కన్వీనర్ పూనా ఈశ్వరరావు, కోఆర్డినేటర్ వడ్డి అప్పారావు, డి.జదీష్, వల్లభరావు, మోహన్, జగదీష్ పండా, మహారణ తదితరులు పాల్గొన్నారు.

## జానపదాలకు ఊపిరి పోస్తున్న రాజు

సోంపేట, సెప్టెంబరు8(వార్త): సోంపేట మండలం బ్రాహ్మణ కొర్లాం గ్రామానికి చెందిన బంగారు రాజు అనే యువకుడు బంగారోడు అని పాడిన జానపద గీతం ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతోంది. గతంలో యూట్యూబ్, షార్ట్ ఫిల్మ్‌లలో కూడా నటించి మెప్పించినట్లు గ్రామానికి చెందిన జాగృతి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు రాంబుడ్డి గణపతి తెలిపారు. వినాయక చవితి ఉత్సవాలలో బీఎల్ఆర్ ప్రొడక్షన్ అనే ఛానల్లో గ్రామ పెద్దలతో బంగారోడు అనే సరికొత్త పాటను విడుదల చేశారు. కార్యకమ్రంలో గ్రామ సర్పంచ్ రమణమ్మ తదతరులు పాల్గొన్నారు.



# వేప చెట్టుకు పాలు.. మహిళల పూజలు



సంతబొమ్మాళి, సెప్టెంబరు8(వార్త): వేప చెట్టుకు పాలు వస్తుండడంతో అక్కడి ప్రజలు ఆ వింతను చూసేందుకు పెద్ద సంఖ్యలో చేరుకుంటున్నారు. వేప చెట్టుకి పాలు రావడం నిజంగా ఈ ప్రాంత వాసులు అదృష్టంగా భావిస్తున్నారు. అయితే ఈ ఘటన మండలంలో వడ్డివాడ గ్రామంలో దాసరిపేట మూగమ్మ గుడిలో ఉన్న వేప చెట్టుకు పాలు కారడంతో ఆ దృశ్యాన్ని చూడడానికి గ్రామస్తులు అధిక సంఖ్యలో వేపచెట్టు దగ్గరకు చేరుకుంటున్నారు. కొందరు ఆ చెట్టుకు పూజలు చేస్తున్నారు. కొంతమంది చెట్టు నుంచి పాలు కారుతున్న ఆ విచిత్రాన్ని మొబైల్‌లో రికార్డు చేస్తున్నారు. మహిళలు వేపచెట్టుకు పసుపు, కుంకుమ రాసి పూలు పెట్టి పూజలు చేస్తున్నారు.

532001 … 9963063761, 9160000247, …016413